క్లుప్తంగా

తటవర్తి కృషి మరువలేనిది

బోట్‌క్లబ్: నగరంలోని సాంబమూర్తినగర్‌లో మహర్షి సాంబమూర్తి దివ్యాంగుల బాలికల పాఠశాల ఏర్పాటుకు కృషి చేసిన తటవర్తి శ్రీనివాసరావు కృషి మరువలేనిదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. స్థానిక శ్రీనగర్‌లో తటవర్తి శ్రీనివాసరావు సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. దివ్యాంగ బాలికలకు శాశ్వత ఆశ్రమం కల్పించిన తటవర్తి జీవితం చిరస్మరణీయమన్నారు. ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ మాట్లాడుతూ భౌతికంగా దూరమైన తటవర్తి ఆశయం అందిరినీ నడిపిస్తుందన్నారు. అయ్యగారి వెంకటేష్ మాట్లాడుతూ సేవా సంస్థల ద్వారా సమాజహిత ప్రయోజనాలు నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పాలెపు కృష్ణగాంధీ, రాయవరపు ఆదినారాయణరావు, సురేంద్ర, కొంపెల్ల సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు 104 ఉద్యోగుల ధర్నా

కరప: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 104 వాహన ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా 104 ఉద్యోగులు కొద్దిసేపు ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ ఎస్.సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ, మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ద్వారా 104 వైద్యసేవలందించడం ద్వారా ప్రభుత్వానికి నిర్వహణ వ్యయం తగ్గుతుందన్నారు. తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2020 తర్వాత ఉద్యోగంలో చేరిన డ్రైవర్, డీఈఓలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 104 వాహనాలకు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్‌లు చేయించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

సిరిపురంలో రోమన్ కేథలిక్ చర్చి ప్రారంభం



చర్చి ప్రారంభ కార్యక్రమంలో పీఠాధిపతి జయరావు, పాస్టర్లు

కరప: మండలంలోని సిరిపురంలో నూతనంగా నిర్మించిన రోమన్ కేథలిక్ చర్చిని విశాఖ అగ్రపీఠ పాలనాధికారి, ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో చర్చి ఏర్పాటుతో సిరిపురం, పరిసర గ్రామాల ఏసు ప్రభువు భక్తులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం చర్చి నిర్మాణానికి సహకరించిన సర్పంచ్ నున్న సుజాత, వైఎస్సార్ సీపీ నాయకుడు నున్న వీరవెంకట సత్యనారాయణ దంపతులను, మందిరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన శిల్పిని వేళంగి పాస్టర్, రెవరెండ్ వై.నరేష్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్లు, గ్రామ పెద్దలు టి.సూరిబాబు, టి.రాజేష్, టి.రాజు, కె.వెంకటరమణ, టి.శ్రీనివాస్, జి.ఏడుకొండలు, ఎం.మోసే తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వల్ల అనర్థాలు

బాలాజీచెరువు: నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో అన్నవరం సత్యవతీదేవి డిగ్రీ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల వాడకం-అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ పి.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. డ్రగ్ అబ్యూజ్ అనే పదంపై అవగాహన కల్పించి, దానివల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. విద్యార్థి దశలో దురలవాట్ల వల్ల కలిగే నష్టాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనంతలక్ష్మి, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ వసంతలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

యునైటెడ్ మర్చంట్ నూతన కార్యవర్గం

బోట్‌క్లబ్: యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ నూతన అధ్యక్షుడిగా ఎస్‌కే రహీమ్, కార్యదర్శిగా సత్తిబాబు, ఉపాధ్యక్షుడిగా ఎంకే మొహిద్దీన్(మోయిన్), కోశాధికారిగా ఎండీ ఆసిఫ్ అలీ, జాయింట్ సెక్రటరీగా ఎస్‌కే మొహిద్దీన్, జాయింట్ సెక్రటరీగా భాస్కర్, జాయింట్ ట్రెజరర్‌గా బహదూర్, సభ్యులుగా షంసుద్దీన్, నాని, నసీర్ ఎన్నికయ్యారు. కమిటీ అడ్వయిజర్‌గా చెక్క శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

వెయిట్ లిఫ్టర్‌కు సత్కారం



సంతోష్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కాకినాడ సిటీ: పాఠశాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తూరంగి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సీహెచ్ సంతోష్‌కుమార్ ప్రథమ స్థానం సాధించాడు. 89 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అతడిని ఇన్‌చార్జి హెచ్‌ఎం బొజ్జా శరత్‌కుమార్, ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలో సత్కరించారు.



మహిళా రక్షక్ వాహన సేవలు ప్రారంభిస్తున్న ఎస్పీ



మహిళా రక్షక్ వాహనాల ప్రదర్శన

రక్షకవచం

- అందుబాటులోకి మహిళా రక్షక్ సేవలు
- మైనర్లు, యువతులు, మహిళల రక్షణకు ప్రాధాన్యం
- 31 వాహనాలతో భద్రత మరింత బలోపేతం
- క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

కాకినాడ క్రైం: మాట్లాడాలని పిలిచి బాలికను సజీవ దహనం చేశాడు ఓ దుర్మార్గుడు. ఊరిలో పెద్ద మనిషిలా చలామణీ అవుతూ, మైనర్ బాలికపై లైంగిక దాడికి తెగబడ్డాడు ఓ అధికార పార్టీ నాయకురాలి భర్త. అన్నమయ్య జిల్లా, పిఠాపురంల్లో జరిగిన ఇలాంటి దారుణాలకు అంతేలేకుండా పోతోంది. ఎక్కడో ఓ చోట పైశాచిక ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇలాంటి ఘటనలను నిరోధించగలిగే ఏకైక మార్గం తక్షణ రక్షణ అందుబాటులో ఉండడమే.ఈ విషయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో మైనర్లు, యువతులు, మహిళలను కాపాడేందుకు వినూత్న సేవలు ప్రవేశ పెట్టింది. మహిళా రక్షక్ పేరుతో భారీగా ద్విచక్ర వాహన సేవలకు శ్రీకారం చుట్టింది.

ఈ సేవలు ఎందుకంటే...

వినూత్నంగా ప్రవేశపెట్టిన మహిళా రక్షక్ వాహన సేవల వెనుక ప్రత్యేక ఉద్దేశం ఉంది. మైనర్లు, మహిళలు, యువతులపై జరుగుతున్న ఘోరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రధాన అస్త్రాలు అవగాహన, రక్షణ అని ఎస్పీ భావించారు. అందుకే ఈ రెండు ప్రయోజనాలు అందించేలా మహిళా రక్షక్ వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పలుచోట్ల ఈ తరహా సేవలు అమలవుతున్నా, మరిన్ని అదనపు ప్రయోజనాలను జతచేసి ఇక్కడ ప్రజలకు ఈ సేవలను అందుబాటులోకి తెచ్చారు.

ద్విచక్ర వాహనాలే ఎందుకు!

మహిళా రక్షక్‌లుగా ద్విచక్ర వాహనాలే ఎందుకన్న ప్రశ్నకు ఎస్పీ బదులిస్తూ, క్షేత్ర స్థాయిలో మహిళల భద్రతను మరింత పటిష్టం చేసేందుకని వెల్లడించారు. ఆపత్కాలంలో ట్రాఫిక్ సమస్యతో నిమిత్తం లేకుండా, బాధితుల రక్షణకు త్వరితగతిన చేరేందుకు దోహదపడుతుందన్నారు. నాలుగు చక్రాల వాహనాలతో పోలిస్తే.. నిర్వహణ వ్యయం కూడా తక్కువని తెలిపారు.

తక్షణ రక్షణ అందిస్తాం



ఆపదలో ఉన్న మహిళలు, యువతులు, మైనర్ల తక్షణ రక్షణకు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన మహిళా రక్షక్ వాహనాలు దోహదం చేస్తాయి. అలాగే నివి అందుబాటులో ఉండడం వల్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణ మరింత చురుగ్గా జరగనుంది. ఆపదలో ఉన్న వారు డయల్ 100, 112తో పాటు, ఎస్పీ వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్ 94949 33233ను సంప్రదించి త్వరితగతిన రక్షణ పొందవచ్చు. మహిళా రక్షక్ వాహనాల పర్యవేక్షణ అధికారిగా నోడల్ ఆఫీసర్ హోదాలో దిశ పీఎస్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు కొనసాగుతున్నారు.

– విక్రాంత్ పాటిల్, ఎస్పీ, కాకినాడ


మొత్తం 31 వాహనాలు

మహిళా రక్షక్ వాహనాలు మొత్తం 31 కొత్తవి అందుబాటులోకి రాగా, వీటిలో 27 ద్విచక్ర వాహనాలున్నాయి. మరో 4 బొలెరో వాహనాలు ఉన్నాయి. ఈ 27 ద్విచక్ర వాహనాలను స్టేషన్‌కి ఒకటి చొప్పున కేటాయించారు. అలాగే మరో 4 బొలెరో వాహనాలు నగరంలో గస్తీ కోసం తిరుగుతాయి. ద్విచక్ర వాహనాలను ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు నిర్వహిస్తే, బొలెరో వాహనంలో డ్రైవర్ సహా ఇద్దరు పోలీసులు ఉంటారు.

బహుళ ప్రయోజనాలు

మహిళా రక్షక్ వాహనాల వల్ల ఒనగూరే బహుళ ప్రయోజనాలను దిశ ఇన్‌స్పెక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రరావు వెల్లడించారు. ప్రతి స్టేషన్ పరిధిలో అందుబాటులో ఉండే ఈ వాహనాలను మహిళా కానిస్టేబుళ్లు నిర్వహిస్తారు. ప్రత్యేక బీట్లు నిర్వహిస్తూ రద్దీగా ఉండే ప్రాంతాలు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద ఈ వాహనాలతో పోలీసు సిబ్బంది సంచరిస్తారు. అలాగే, ఈ వాహనాలపై పాఠశాలలు, కళాశాలలకు, మహిళా సముదాయాలు, దేవాలయాలు, పార్కుల వద్దకు వెళ్లి మహిళల భద్రత ప్రాధాన్యం, రక్షణ కోసం అమలవుతున్న చట్టాలపై అవగాహన కల్పిస్తారు. అలాగే, పాఠశాలల్లో మైనర్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ను వివరిస్తారు. ప్రత్యేక ఫోన్ నంబర్ల ద్వారా ఎక్కడైనా ప్రమాదంలో ఉండే మహిళలకు తక్షణ సాయం అందిస్తారు.

నడవడికపైనే విద్యార్థి భవిష్యత్తు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ వీసీ మురళీకృష్ణ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థి నడవడికపైనే అతడి భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జ్ వీసీ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు.ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని చెప్పారు. భవిష్యత్తు బంగారుమయం కావడానికి మంచి అలవాట్లను అనుసరించాలని ఉద్బోధించారు. నిబద్ధతతో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన భాషలో మాట్లాడటానికి ప్రయత్నించాలన్నారు. ,ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు ఏర్పర్చుకునప్పుడు నైపుణ్యాలు మెరుగవుతాయన్నారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. అనంతరం వీసీ మురళీకృష్ణ ప్రచురించిన ఇన్‌స్పైర్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.కృష్ణరావు, కార్యదర్శి పి.కిరణ్, డైరెక్టర్ జీవీ కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ టి.శ్రీకాంత్, ఏఓ జీవీకే వర్మ పాల్గొన్నారు.

కేంద్రం వైఖరితో దేశ సమగ్రతకు తూట్లు

సీపీఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్



మహాసభలో ప్రసంగిస్తున్న జిల్లా కన్వీనర్ రాజశేఖర్

కాకినాడ రూరల్: కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, దివాళాకోరు ,విధానాలు, ఫాసిస్టు తరహా పాలనను అడ్డుకోకపోతే దేశ సమగ్రతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఎం జిల్లా కన్వీనరు ఎం.రాజశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో పార్టీ కాకినాడ రూరల్ మహాసభ గురువారం జరిగింది. చుక్కన సత్యనారాయణ రాజు ప్రాంగణంలో నిర్వహించిన మహాసభలో అరుణ పతాకాన్ని సీనియర్ నాయకుడు అంకం సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. సీపీఎం నేత ఏచూరి సీతారామ్ చిత్రపటానికి రాజశేఖర్, పెద్దింశెట్టి రామకృష్ణ నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల కోసం త్యాగాలు చేసిన అనేక మంది పార్టీ నేతలకు పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పెద్దింశెట్టి రామకృష్ణ, నాగదేవి అధ్యక్షతన ప్రతినిధుల సభ జరిగింది. పార్టీ చేపట్టిన గత కార్యక్రమాల నివేదికను, నిర్మాణ నివేదికను మండల కమిటీ కన్వీనరు తిరుమలశెట్టి నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు. పార్టీ సీనియర్ నేత దువ్వా శేషుబాబ్జీ పార్టీ అభివృద్ధికి సూచనలు చేశారు, మహాసభలో సీహెచ్.విజయకుమార్, జత్తుగ శ్రీనివాసరావు, ఎంవీ రమణ, రాజా, సూర్యం, పద్మ, అజయ్‌కుమార్, సాహిత్, చంద్రరావు, లోవరాజు, అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, రగ్గుల పంపిణీ

బోట్‌క్లబ్: ఇంట్లో శుభకార్యాలకు అనవసర ఖర్చులు చేయకుండా, సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. చలమలశెట్టి అనిల్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ వృద్ధుల ఆశ్రమానికి బియ్యం, వృద్ధులకు రగ్గులు అందించారు. ఉమా మనోవికాస కేంద్రంలో చిన్నారులకు భోజనం అందించారు. కార్యక్రమంలో ముత్యాల సతీష్, రమేష్, గంగాధర్, సుధీర్ పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే ముప్పు తప్పుతుంది

కాకినాడ క్రైం: ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే, వెంటనే తగిన చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం తప్పి, రోగి కోలుకునే అవకాశం ఉంటుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) నరసింహ నాయక్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన సిబ్బంది కోసం గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తించడంతో పాటు ఆ మహమ్మారి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎన్‌సీడీ సర్వేలో భాగంగా ఈ నెల 14 నుంచి ప్రధాన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ నాయక్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీడీ పీఓ డాక్టర్ ప్రభాకర్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ స్వప్న, డీపీఎంఓ డాక్టర్ సురేఖ, ఎపిడమాలజిస్ట డాక్టర్ రవికుమార్, రంగరాయ వైద్య కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జీవిత కాలాన్ని పెంచవచ్చు

బోట్‌క్లబ్: ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని, జీవితకాలాన్ని కొంతవరకు పెంచగలమని ప్రముఖ ఆంకాలజిస్ట్ ప్రసోబ్ కుమార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నాగమల్లితోట జంక్షన్‌లోని సత్యడెంటల్ క్లినిక్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకును నివారించడం, ఆరోగ్యకరమైన శరీర బరువును పాటించడం, పండ్లు, కూరగాయలతో సహా శ్రేష్ఠమైన ఆహారం తీసుకోవడం, రోజూ శారీరక శ్రమ చేయడం, ఆల్కహాల్ నియంత్రణ వంటి అలవాట్లతో మంచి ఆరోగ్యం పొందవచ్చన్నారు. ఏ క్యాన్సర్ అయినా తొలిదశలో గుర్తిస్తే 98 శాతం ప్రాణాలు కాపాడే అవకాశం ఉందన్నారు. లక్షణాలు కనిపించకుండానే స్క్రీనింగ్ పరీక్షల్లో క్యాన్సర్ కణాలను గుర్తించే అవకాశం ఉందని, దీనిని జీరో స్టేజ్‌గా చెబుతారన్నారు. ఈ దశలో వ్యాధిని గుర్తిస్తే 99 శాతం వరకు ప్రాణాలను కాపాడవచ్చనన్నారు. కొన్ని కేసులను ప్రాథమిక దశలో గుర్తించవచ్చన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, నోటి క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుందన్నారు. పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడీ, సిగరెట్లు, ఖైనీ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి మూడు నెలలకు దంత పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం అంకాలజిస్ట్ ప్రసోబ్ కుమార్‌ను సత్కరించారు.



క్యాన్సర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్ఓ తదితరులు

విద్యార్థులకు అవగాహన

కాకినాడ రూరల్: జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా కాకినాడ రూరల్ వలసపాకల గంగరాజునగర్‌లోని ఆదిత్య జూనియర్ కళాశాల, ఐఐటీ విద్యార్థులకు గురువారం సదస్సు నిర్వహించారు. క్యాన్సర్‌పై వైద్యుడు రాంజీ నాగేంద్ర అవగాహన కల్పించారు. పొగతాగడం, గుట్కా, ఖైనీల వినియోగం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల వాటికి దూరంగా ఉండాలన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం, వాటిలో వేడి టీ తాగడం వలన క్యాన్సర్ కారకంగా మారుతుందన్నారు.

అంతర్ జిల్లా పోటీలకు పెద్దాపురప్పాడు విద్యార్థులు



క్రీడాకారులతో హెచ్‌ఎం శ్రీనివాస్, పీడీ ప్రసాద్

కరప: గుంటూరు, తిరుపతిల్లో జరిగే అంతర్‌జిల్లా బేస్‌బాల్ పోటీలకు మండలంలోని పెద్దాపురప్పాడు బిరుదా సూర్యనారాయణ(ఫకీర్రావు) జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో కాకినాడలోని స్కూల్‌గేమ్స్ క్రీడా మైదానంలో ఈ నెల రెండున ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బేస్‌బాల్ అండర్-14, అండర్-17 ఎంపిక పోటీల్లో ప్రతిభచూపి వీరు ఎంపికైనట్టు పాఠశాల పీడీ బీవీవీఎస్‌వీ ప్రసాద్ గురువారం తెలిపారు. అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు టి.పవన్ శివశేఖర, వై.సుధీర్, డి.సూర్యవెంకట మణికంఠ, జి.వీరమణి కుమార్, అలాగే బాలికల జట్టుకు కె.సంధ్యారాణి ఎంపికై నట్టు వివరించారు. అండర్-17 బేస్‌బాల్ పోటీలు గుంటూరులో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరుగుతాయన్నారు. అండర్-14 బేస్‌బాల్ బాలుర విభాగంలో ఎన్.నాగేంద్ర, బి.అంజనీకుమార్, బాలికల విభాగంలో సీహెచ్ విజయలక్ష్మి, కె.అనూరాధ, కె.కరుణశ్రీ ఎంపికైనట్టు చెప్పారు. అండర్-14 అంతర్‌జిల్లా పోటీలు తిరుపతిలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరుగుతాయని హెచ్‌ఎం ఎస్‌ఎస్‌ఎస్ శ్రీనివాస్ తెలిపారు. క్రీడాకారులను, పీడీ ప్రసాద్‌ను సర్పంచ్ బిరుదా సరస్వతి, హెచ్‌ఎం శ్రీనివాస్, ఎస్‌సీసీ ఉపాధ్యాయుడు టి.వెంకట్రావు, విద్యా కమిటీ చైర్మన్ యాళ్ల నాగమణి తదితరులు అభినందించారు.

ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యం



వర్క్‌షాపునకు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

కాకినాడ రూరల్: ప్రస్తుత డిజిటల్ యుగంలో మానసిక ఒత్తిళ్లు, పనివేళల మార్పు, నియంత్రణ, నిర్ణయాత్మకమైన ధోరణి గతంతో పోలిస్తే ఎక్కువగా ఉందని ఓఎన్‌జీసీ కాకినాడ జనరల్ మేనేజర్(హెచ్‌ఆర్) కె.సునీల్‌కుమార్ అన్నారు. ఒత్తిడిని అధిగమించడంద్వారా పనిని నిబద్ధతతో చేస్తే విజయం సాధించవచ్చని చెప్పారు. స్థానిక అచ్చంపేట జంక్షన్ వద్దనున్న నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో కామర్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో మైండ్ ఫుల్ ట్రాన్సిషన్స్ హెచ్‌ఆర్ స్ట్రాటజీస్ ఫర్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అండ్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై గురువారం జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ అజయ్ రతన్ అధ్యక్షతన జరిగిన వర్క్‌షాపును తొలుత ప్రిన్సిపాల్ కమల కుమారి, సునీల్‌కుమార్, ప్రముఖ సైకాలజిస్ట్ ఏపీజే విను తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు పలు అంశాలపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీకి చెందిన డాక్టర్ ఎస్.మణి, ప్రొఫెసర్ బి.రమేష్, సైకాలజిస్ట్ వను, అధ్యాపకులు శ్రీదేవి, శ్రీరామరాజు, మధుకుమార్, మణికంఠేశ్వర్‌రెడ్డి, మనోజ్‌దేవ, డాక్టర్ అప్పారావు, ఉమా రజిత తదితరుల పాటు, ఆదిత్య, పైడా, వీఎస్ లక్ష్మి, ఐడియల్ తదితర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

కాకినాడ సిటీ: విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం శుక్రవారం కాకినాడ డీ1 సెక్షన్ పరిధిలో ఉదయం ఏడు నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ కాకినాడ ఈఈ ఎస్ ఉదయ్‌భాస్కర్ గురువారం సాయంత్రం తెలిపారు. డీ1 సెక్షన్ పరిధిలోని నూకాలమ్మ గుడి ఏరియా, గోపాల కృష్ణ వీధి, దంటువారి వీధి, మునసబువీధి, సాలిపేట, ఉంగరాల వారి వీధి, సూర్యారావుపేట, మెయిన్ రోడ్, బాదంవారివీధి, ఘంటసాల సెంటర్, వినుకొండ వారి స్ట్రీట్, కాలేజీ ఏరియా, బాలాజీచెరువు సెంటర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి



రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

కరప: భూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రీసర్వే- గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎన్.సత్యనారాయణ కోరారు. మండలంలోని పెనుగుదురు పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన రీ సర్వే-గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రైతులు డాక్యుమెంట్లు, పాస్ పుస్తకాలు, 1బీ అడంగల్‌లో ఏమైనా తప్పులుంటే, రీ సర్వే చేసేటప్పుడు దగ్గరుండి సవరించుకోవాలన్నారు. 53 మంది రైతులు తమ భూముల సమస్యలపై దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎస్.రూపవతి, రీ సర్వే డీటీ దుర్గాప్రసాద్, ఆర్ఐ పవన్, వీఆర్వో పి.వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బాలకృష్ణ

బాలాజీచెరువు: సమాజంలో ఉన్నతంగా ఎదగడానికి విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ అన్నారు. స్థానిక రామారావుపేట లయన్స్ హాల్లో లయన్స్ క్లబ్ కాకినాడ డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా గురువారం బాలల దినోత్సవ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజూ ఏదో ఒక అంశంపై పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహిస్తామన్నారు. తొలిరోజు ఔషధ మొక్కలు, వాటి ఉపయోగాలు, మసాలా దినుసులు, వాటి పోషక విలువలపై పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా బాదం కుసుమ, కరుణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏంవీఆర్ మోహన్‌కుమార్, కార్యదర్శి పీవీఎస్ కుమార్, ప్రాజెక్టు చైర్మన్ ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

వస్త్రాలు, కళ్లజోళ్ల పంపిణీ.

లయన్స్ హాల్‌లో బాదం బాలకృష్ణ క్లాత్ అండ్ ఐ గ్లాస్ ప్రాజెక్టు ద్వారా రిటైర్డ్ ఈడీ సత్యనారాయణ చేతుల మీదుగా 78 మంది పేదలకు ఉచితంగా వస్త్రాలు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ బాదం బాలకృష్ణ, చైర్మన్ జీఎల్ జగన్నాథరావు, సీతారామ్మూర్తి పాల్గొన్నారు.

పంచదార, కందిపప్పు పంపిణీ చేయాలి



జేసీకి వినతిపత్రం ఇస్తున్న రేషన్ లబ్ధిదారులు

కాకినాడ సిటీ: నగరంలోని 41వ డివిజన్ పరిధిలోని 109, 110 రేషన్ దుకాణాల పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఈ నెలకు పంచదార, కందిపప్పు, పంపిణీ జరిగేలా చూడాలని బీజేపీ నాయకుడు గోడి వెంకట్ జేసీ రాహుల్ మీనాకు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆయన డివిజన్‌లోని పలువురు రేషన్ కార్డుదారులతో జేసీని కలిసి, రేషన్ సరఫరాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. డీలర్లు పూర్తి స్థాయిలో డీడీలు తీయకపోవడం వల్లే ప్రజలందరికీ కందిపప్పు, పంచదార పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. పూర్తి స్థాయిలో డీడీలు తీసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జేసీ రాహుల్‌మీనా సివిల్ సప్లై అధికారులతో మాట్లాడారు. ఆయా రేషన్ దుకాణాల్లో ప్రతి రేషన్ కార్డుదారులకు పంచదార, కందిపప్పు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ [illegible] **కట్టా (లేట్) జగ్గారావు గారి కుమారుడు కట్టా ప్రసన్న కుమార్** [illegible]

[illegible] 22-02-1947 [illegible] 1947 [illegible] 18-01-1980 [illegible] 03-02-1979 [illegible]

[illegible] 25-10-1962 [illegible] 25-06-1962 [illegible] 3rd Additional District Judge Kakinada Court లో O.S.No.[illegible] [illegible] 08-07-2019 [illegible] O.S.No.55/2016 [illegible] Lok Adalat Award [illegible]

[illegible] unregistered [illegible] 18-01-1960 [illegible] damage [illegible] unregistered [illegible] 18-01-1960 unregistered [illegible]

షెడ్యూల్:

[illegible]

బి. నాగమణి [illegible]
కాకినాడ
07-11-2024
84-12-14, [illegible] కాకినాడ, సెల్: 9848215992.